
క్రిమినల్స్...
క్రిమినల్స్...
www.sucharithafilmuniversity.com
R. వ్యాస పరాశర భట్టర్

# క్రిమినల్స్ - క్రిమినల్స్

అది జనగామ పట్టణం.... తెలంగాణా రాష్ట్రం లోనే ప్రముఖ వ్యాపార కేంద్రాలయిన 4 జిల్లాలను కలిపే రోడ్ ల కూడలి ఉన్న పట్టణం.

నైరుతి దిశలో....

రాష్ట్ర రాజధాని చారిత్రాత్మక కట్టడాలకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైదరాబాద్.

ఈశాన్య దిశలో....

కాకతీయ రాజులు ఏలిన ఏకశిలానగరం. అదే వరంగల్ జిల్లా.

వాయవ్య దిశలో.... సిద్దిపేట జిల్లా.

ఆగ్నేయ దిశలో.... సూర్యాపేట జిల్లా.

బస్సు స్టాండ్ దగ్గరలో ఓ వైన్ షాప్. అక్కడే నిలబడి మందు బాబులు మద్యం త్రాగుతున్నారు. రాత్రి 9 గంటలు కావొస్తుంది. జన సంచారం తగ్గింది. తాగుబోతుల ఆగడాలకు భయపడి, చాలామంది ఆ సమయములో ఆ దారి గుండా వెళ్లరు.

“అరేయ్ పార్టీ అంటే విందు పొందు అంటారు.” అందులో ఓ తాగుబోతు అయిన నోను తూలుతూ అడిగాడు.

“అంటే?” ఏమి అర్ధంకాక బుర్ర గోక్కుంటూ అడిగాడు వాడి ఫ్రెండ్ జానీ.

"ఓరి నా ఎర్రి పప్పా. ఇది కూడ తెలియదా. మందుతో విందు, మగువతో పొందు అన్నమాట. మందు అయితే పోశావు. మరి మగువ ఏదిరా?" కన్ను గీటుతూ అడిగాడు నోను.

*****

“ఆగరా. అటు చూడు. ఐటెం సాంగ్ గర్ల్ లా కసుక్కుమనిపించే ఫిగర్ వస్తుంది...."
అంటూ అటుగా వస్తూ ఉన్న ఓ అమ్మాయిని చూపించాడు మరో ఫ్రెండ్ సూరి.
ఆ అమ్మాయి పేరు రుచిత. ఆమె ప్రక్కన ఆమె అన్నయ్య అన్వేష్.
"అక్కడ చాలామంది తాగుబోతులు ఉన్నారు. మనం వెనకకు వెళ్ళి మరో దారిలో వెళదాం అన్నయ్య.'' అంది భయంతో రుచిత.
“నేను ఉన్నాను కదా! ఆ వైన్ షాప్ దాటితే చాలు.... మనకు ఇంకేమి భయం ఉండదు.” ధైర్యం చెప్పాడు అన్వేష్.

ఇద్దరు గబగబ నడుస్తూ ఉన్నారు. వాళ్ళు వైన్ షాప్ దగ్గరకు రాగానే, ఆ తాగుబోతులు ముగ్గురు ఆ అన్నా చెల్లెళ్ళ ను చుట్టు ముట్టి, అసభ్యంగా ప్రవర్తించడం మొదలెట్టారు. ఆ ముగ్గురిని దూరంగా నెట్టాడు. అందులో ఒకడు, "మమ్మల్నీ తోసేస్తావా?" అంటూ రుచిత పైట లాగాడు. మరొకడు భుజం పై చెయ్యి వేశాడు. అన్వేష్ కు కోపం కట్టలు తెంచుకుంది. ఆ ముగ్గురితో కలియబడ్డాడు.

ఒకడు బీర్ సీసాతో అన్వేష్ ను తలపై కొట్టాడు. అతని కళ్ళు బైర్లుకమ్మాయి. తల పట్టుకుని కూలబడ్డాడు. అదే అదనుగా ముగ్గురు మీదపడి, చితకబాదారు. ఇద్దరు అన్వేష్ రెక్కలను మడచి పట్టుకున్నారు.
''ఇప్పటికైనా ఆ పోరీ ని మాకు వదిలేసి వెళ్ళిపో. లేదంటే నీ ప్రాణాలు పోతాయి." బెదరింపుగా అన్నాడు సూరి.

"తల్లిని, చెల్లిని, భార్యను, అసలు ఆపద లో అమ్మాయిని కాపాడలేని వాడు మగాడే కాదురా. నా ప్రాణాలు పోయిన పర్వాలేదు. మిమ్మల్నీ వదలను రా."

తీవ్రంగా పెనుగులాడుతూ కోపంగా అన్నాడు అన్వేష్.

"అరేయ్ వీడు ఇలా దారి కి రాడు రా. మీరు గట్టిగా పట్టుకోండి." అని బైక్ స్టార్ట్ చేసి కొంచెం దూరంగా వెళ్ళి, వెనక్కి తిప్పాడు, క్లచ్ వేశాడు, గేర్ వేశాడు, ఎక్సలేటర్ ఇచ్చాడు సోను.

రుచిత జరగబోయే ప్రమాదం పసిగట్టింది.
“మీకు పుణ్యం ఉంటుంది. దండం పెడతాను, దయచేసి మా అన్నయ్యను విడిచి పెట్టండి.” ఏడుస్తూ వారిని ప్రాధేయ పడింది రుచిత.
వాళ్ళు వదిలి పెట్టలేదు. ఇక లాభం లేదు అనుకొని అన్నయ్యకి అడ్డంగా నిలబడింది. బైక్ పూర్తిగా దగ్గరకు వచ్చింది.

"తప్పుకో చెల్లమ్మ. తప్పుకో చెల్లమ్మ." అంటూ గట్టిగా కేకలు వేశాడు అన్వేష్. అయిన రుచిత కదల లేదు. అన్వేష శక్తినంత కూడగట్టుకొని వాళ్ళిద్దరిని విదిలించుకొని రుచితని ప్రక్కకు నెట్టేశాడు. సోను బైక్ పై వేగంగా వచ్చి అన్వేష్ ను గుద్దాడు, అంతే ఎగిరి దూరంగా పడి, స్పృహ తప్పాడు.

ఇద్దరు రుచిత ను పట్టుకుని, వద్దు వద్దు అని వేడుకుంటున్న వినకుండా, బైక్ దగ్గరకు లాక్కెళ్ళుతూ ఉన్నారు.
కొద్ది దూరం రాగానే....
రుచితను పట్టుకున్న ఆ ఇద్దరి వీపులపై ఒక వ్యక్తి తన రెండు కాళ్ళతో బలంగా తన్నాడు.
ఆ తన్నుకు ఇద్దరు నేలపై కరుచుక పడ్డారు.

బైక్ పై ఉన్న సూరి రుచిత వైపు వేగంగా వస్తూ ఉన్నాడు.  రెండు ఆపన్న హస్తాలు రుచితను ప్రక్కకు జరిపి, ఆ వ్యక్తి పులిలా ఒక్క ఉదుటున ఎగిరి బైక్ హాండిల్ పై ఎడమ కాలు మోపి, కుడి కాలుతో బైక్ ను నడుపుతున్న వాడిని ముఖం పై తన్నింది. ఆ దెబ్బకు వాడు రెండు గిరికీలు  కొట్టి, నేలపై వెల్లకిలా పడి, రాపాడుతూ, పది గజాల దూరంలో ఉన్న షాప్ షట్టర్ కు గుద్దుకుని, ఆ వేగానికి రివర్స్ తిరిగి, బోర్ల బొక్కల పడ్డాడు.

అతడు మెల్లిగా తల ఎత్తుతూ చూశాడు.
ఎర్రని షూస్, ఖాకి ప్యాంటు, నడుముపై పోలీస్ బెల్ట్...
షోల్డర్ రెండు స్టార్స్, నెత్తిపై మూడు సింహాల టోపీ...
అతడు ఎస్. ఐ కృష్ణ....
జానీ, సూరి ఇద్దరు కృష్ణ ను చుట్టుముట్టారు.

"మేము ముగ్గురం. నువ్వు ఒక్కడవు. పారిపో. లేదంటే పచ్చడై పోతావు." అని లేచి దుమ్ము దులుపుకుంటూ బెదరించాడు నోను.
మిగత ఇద్దరు వంత పాడారు.

" నా కిక్ కు ఎవడైనా పిక్ అవ్వాల్సిందే."అన్నాడు కృష్ణ.

 సింగల్ జంప్ లో ముగ్గురిని తన్ని లాండ్ అయ్యాడు కృష్ణ. అలా ఆ ముగ్గురు కృష్ణ తో తలపడ్డారు. ముగ్గురి ఒళ్ళు హూనం అయ్యింది. ఇక కొట్టకు అన్నట్లు చేతులెత్తి దండం పెట్టారు.

"చెయ్యి ఎత్తానంటే దంచుడే కాని దించుడు ఉండదు."అంటూ ముగ్గురిని ఉతికి పారేశాడు.

పోలీస్ సుమో మరియు అంబులెన్స్ వచ్చాయి. కానిస్టేబుల్స్ అందరు పరుగు పరుగున వచ్చి, ఎస్. ఐ. కృష్ణ కు సెల్యూట్ చేశారు.

"ఆ అబ్బాయిని, ఈ అమ్మాయిని హాస్పిటల్ కు తీసుక వెళ్ళండి. ఈ ముగ్గురిని తీసుక వెళ్ళి లాకప్ లో వేయండి." కానిస్టేబుల్స్ ను ఆదేశించాడు కృష్ణ.
ఇద్దరు కానిస్టేబుల్స్ స్పృహ తప్పి పడి ఉన్న అన్వేష్ ను అంబులెన్స్ లో ఎక్కించి తీసుకెళ్ళారు, రుచిత కూడా అందులో కూర్చుంది, అంబులెన్స్ వెళ్ళింది. మిగత కానిస్టేబుల్స్ ఆ ముగ్గురిని పోలీస్ సుమో లో ఎక్కించి, పోలీస్ స్టేషన్ కు తరలించారు.

కృష్ణ ఆ వైన్ షాప్ ఓనర్ దగ్గరకు వెళ్ళాడు.
"షాప్ ప్రెమిసెస్ లో ఎవరిని త్రాగనీయొద్దని మీకు తెలియదా?" షాప్ ఓనర్ ని సీరియస్ గా అడిగాడు.
"ఇక్కడ తాగొద్దని మేము చెప్పుతూనే ఉన్నాము సార్. కాని మా మాట ఎవరు వినడం లేదు సార్." అని భయం భయంగా వినయంగా చెప్పాడు షాప్ ఓనర్.
"వినకపోతే ఇక్కడ ఉండే బీట్ కానిస్టేబుల్స్ కు చెప్పాలి.  నేను రావడం ఒక్క నిమిషం ఆలష్యం అయ్యి ఉంటె ఒక ఆడపిల్ల జీవితం నాశనం అయ్యేది. '' కోపంగా అన్నాడు కృష్ణ.

"మీరు చెప్పినట్లు ఇక్కడ ఎవరు బీట్ కానిస్టేబుల్స్ ఉండరు. ఎప్పుడైనా మాములు అప్పుడు గాని, మందు బాటిల్స్ అవసరం పడినప్పుడు గాని మాత్రమె కనబడతారు." మరింత వినయంగా సమాధానమిచ్చాడు షాప్ ఓనర్.

"ఇప్పటినుండి ఒక బీట్ కానిస్టేబుల్ ఉంటాడు.  ఒకవేళ మిస్ అయితే, నా ఫోన్ నెంబర్ కు కాల్ చెయ్యి. అంతే గాని మరొక్కసారి నీ షాప్ ప్రెమిసెస్ లో బహిరంగ మధ్య పానం చేస్తే, నీ షాప్ ను మూపిస్తా. జాగ్రత్త!!!" అని హెచ్చరించి, పోలీస్ స్టేషన్ కు కదిలాడు కృష్ణ.

*****

2

అది సూర్యాపేట పట్నం....

కొత్త బస్సు స్టాండ్ ప్రాంతం....

ప్రజ్వల ఉదయం ఎనిమిది గంటలకే తయారు అయ్యింది. దేవుడి ముందు రాఖి మరియు స్వీట్ పెట్టి, పూజ చేసింది. రాత్రి డ్యూటీ లేట్ నైట్ అవడం వల్ల ఉదయమే నిద్ర నుండి మేల్కోనలేదు శ్రీనివాస్.  మేల్కోల్పడానికి చాలా సేపు ప్రయత్నించింది ప్రజ్వల. అతడు మేల్కోనలేదు. అతనికి ఇష్టమైన పాటలు పెట్టి చెవిలో హెడ్ ఫోన్ పెట్టింది.  మేల్కోనలేదు. అతనికి ఇష్టమైన పాయసం తెచ్చి, ముక్కు దగ్గర పెట్టి వాసన చూపింది. అయిన మేల్కోనలేదు.

"నిన్ను ఎలా లేపాలో నాకు తెలుసు." అని తన మొబైల్ తో  అతని మొబైల్ కు ఫోన్ చేసింది ప్రజ్వల.

"హలో ఎవరు?" నిద్ర మబ్బుతోనే అన్నాడు శ్రీనివాస్.

ప్రజ్వల అతని సి.ఐ. గొంతులో....
"నేను సి.ఐ. శంకర్ . ఏమయ్యా శ్రీనివాస్. ఇంకా లేవలేదా?"అన్నాడు అధికార దర్పం ప్రదర్శిస్తూ.

శ్రీనివాస సి.ఐ. గొంతు వినబడగానే, ఒక్కసారి ఉలుక్కిపడి, లేచి....
"గుడ్ మార్నింగ్. సార్."అని సెల్యూట్ చేశాడు.
లుంగీ ఊసిపోయింది. నిక్కరు మీద ఉన్నాడు.

"ముందు ఆ లుంగీ కట్టుకొని తగలడు. చూడలేక చస్తున్నాము." కళ్ళు మూసుకుని వెనక్కి తిరిగి అంది ప్రజ్వల.

"ఓకే. సార్!" అని లుంగీ సర్దుకుని....
“అవును నా లుంగీ జారినట్లు మీకెలా తెలిసింది. సార్"సందేహంగా మళ్ళీ చెయ్యి తో సెల్యూట్ పెట్టి ఉంచుతూ అడిగాడు శ్రీనివాస.
"నువ్వు సెల్యూట్ చేశావు కదా అది మాత్రం నాకేల కనిపిస్తుంది అనుకున్నావు? ఇది అలాగే." అంది ప్రజ్వల.

ఇంతలో తలుపు చాటుకు ఉండి, సి.ఐ. లా ఆక్ట్ చేస్తున్న ప్రజ్వల అద్దములో కనిపించింది శ్రీనివాస్ కి.

"అమ్మ దొంగా. నన్నే ఆటపట్టిస్తావా?. ఇప్పుడు నిన్నేమి చేస్తానో చూడు." అని మనసులో అనుకుని మెల్లిగా ప్రజ్వల దగ్గరికి వచ్చాడు శ్రీనివాస్.

"ఏమయ్యా తేలు కుట్టిన దొంగలా పలకవేమి?" గద్దింపుగా అంది ప్రజ్వల.

"దొంగ దొరికిందిగా. ఇంకా పలకడ ఎందుకు." అని ప్రజ్వల చెవిని మెలి పెట్టాడు శ్రీనివాస.

"డాడి... డాడి... " కీచుమని అరిచింది ప్రజ్వల.

ఆ అరుపుకు శ్రీనివాస.... "పిల్ల రాక్షసి" అంటూ చెవిని వదిలేశాడు.

"నీ అరుపు మా సి. ఐ. కు కూడ వినబడెటట్లు ఉంది."అన్నాడు శ్రీనివాస్.

"ఏమైందమ్మా." కంగారు పడుతూ వస్తూనే అడిగాడు శ్యాంసుందర్.

"వచ్చావా తండ్రి. గుమ్మడి వెంకటేశ్వర్ రావు కు ఎక్కువ చిత్తూర్ నాగయ్యకు తక్కువ. అంత ఎక్స్ప్రెషన్ వద్దులే. కాస్త తగ్గించు. ఇక్కడ నీ ముద్దుల కూతురుకు ఏమి కాలేదు. బావర్చి బిర్యాని పెట్టి, అరిగిందా? ఆయాసం పెరిగిందా అడిగే రకానివి." వెటకారంగా అన్నాడు శ్రీనివాస.

"ఏరా! నువ్వు అలా అంటావు గాని. నీకు మాత్రం అదంటే ప్రాణమే గదరా. ఎన్నో పెళ్లి సంబంధాలు వచ్చాయి. చెల్లి పెళ్లి కాకుండా నేను చేసుకోను అన్నావు. అత్తగారింట్లో ఏమి కష్టం కలగొద్దని, ఉల్లిపాయలు తరిగే మిసిన్ నుంచి వాషింగ్ మిసిన్ వరకు ఒక్కొక్కటిగా అన్ని కొనిపెట్టావు. మంచి కట్నం ఇవ్వడం కొరకు ఒక్క నయా పైస ఖర్చు పెట్టకుండా నీ జీతం డబ్బు దాస్తున్నావు. ప్రభుత్వం ఇచ్చే సెలవులు వాడుకోకుండా, అదనపు జీతం కొరకు అదనపు డ్యూటీ చేస్తున్నావు. రిస్క్ చేసి రివార్డ్ కోసం డేంజర్ క్రిమినల్స్ ను పట్టుకుంటున్నావు. కాని నీకేమైనా అయితే మేము తట్టుకోగలమా?" ఆర్ధ్రతతో వచ్చే కన్నీళ్లను ఆపుకుంటూ అన్నాడు శ్యాంసుందర్.

"చెల్లంటే ఎవరనుకున్నావు నాన్న. అమ్మకు ప్రతి రూపం. అమ్మ చని పోయేటప్పుడు ఏమి చెప్పిందో తెలుసా. నేను చనిపోయానని క్రుంగిపోకు.

నీ చెల్లెలో నా ప్రతి రూపం చూసుకో అంది.”
అమ్మను గుర్తుచేసుకుని రెండు కన్నీటి బొట్లు విడుస్తూ....
చిరునవ్వు నవ్వుతో కొనసాగిస్తూ....
“అందుకే ఉదయం లేవగానే దాని ముఖం నేను చూడాలి. అది నన్ను రోజు ఇలాగే ఆట పట్టించాలి. దాని అల్లరి అంటే నాకూ ఇష్టం." సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అన్నాడు శ్రీనివాస.

"ఏరా తాటి చెట్టులా పెరిగావు. ఇంకా పిల్లాడి చేష్టలు పోలేదు. స్నానం చేస్తావా? నాలుగు తగిలించామంటావా?" అంటూ చేతిలో చిన్న కర్రను ఆడిస్తుంది ఆమె తల్లిలా పెత్తనం చేస్తున్నట్లు ఫోసు పెడుతూ అంది ప్రజ్వల.

"చలి పెడుతుందమ్మ. మధ్యాహ్నం చేస్తాలే."బ్రతిమిలాడినట్లు అన్నాడు శ్రీనివాస.
"అదేమి కుదరదు.... నడువు...."అని బాత్రూం లోనికి నెట్టుకెళ్ళింది ప్రజ్వల.
తలమీద కుంకుడు కాయ రసం పోసి, తలంటు స్నానం చేయించింది.
శ్రీనివాస కు తన తల్లి చిన్నప్పుడు స్నానం చేయిస్తున్న దృశ్యం మనసులో కదలాడింది. ఆ జ్ఞాపకంలోనే నిమగ్నమై తనను తాను మరిచాడు.

"అమ్మ మెల్లిగా పొయ్యే కళ్ళు మండుతున్నాయ్." అంటూ
ఫ్లాష్ బ్యాక్ ఊహలో ఉన్న శ్రీనివాస తల అటు ఇటు తిప్పుతున్నాడు.
‘కళ్ళు మూసుకో’ అని ఎక్కడ నుండో చెబుతున్నట్టు తల్లి గొంతు అతని చెవిలో మార్మోగింది.
"తలంటు అయి పోయింది, స్నానం చేసి త్వరగా రా." కీచుమంది ప్రజ్వల.

ఆ శబ్దానికి తేరుకున్న శ్రీనివాస బాధగా కన్నీళ్లు తుడుచుకుని....

ఆ వెంటనే ఓ చిరునవ్వు నవ్వాడు....

శ్రీనివాస కు బొట్టు పెట్టి, మంగళ హారతి ఇచ్చి, రాఖీ కట్టింది, కాళ్ళకు దండం పెట్టింది ప్రజ్వల.

"శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు." అని దీవించి, తన చెల్లె కొరకు తెచ్చిన పట్టు చీర చేతిలో పెట్టాడు శ్రీనివాస.

"ఈ అల్లరి పిల్లకి.... ఎలాంటి మొగుడు వస్తాడో ఏమో?" ప్రజ్వల తలపై అప్యాయనగా నిమురుతూ అన్నాడు శ్యాంసుందర్.

*****

3

అది జనగామ పోలీస్ స్టేషన్:

కానిస్టేబుల్స్ అందరు వరుసగా నిలబడ్డారు.

ఎస్. ఐ. కృష్ణ అందరిని ఒక్కసారి పరిశీలనగా చూశాడు.

"పోలీస్ అంటే ప్రజా రక్షకులు, శాంతి భద్రతలను కాపాడేవాడు. కమ్యూ్యనల్ పోలీసింగ్ లో ముఖ్యమైనది మైత్రి కమిటీలతో సమావేశాలు జరపడం. వారి సహకారంతో, స్థానిక విషయాల సమాచారం, నేరస్తుల కదలికలను, తెలుసుకోవాలి. నేరం జరిగాక స్పందించి, చర్య తీసుకోవడం రి-ఆక్టివు అంటారు. నేరం జరగకుండా తీసుకునే చర్యలను ప్రో-ఆక్టివు అంటారు.  ప్రతి రోజు బీట్ మరియు patrol (గస్తీ) క్రమ తప్పకుండ చెయ్యాలి. ఫుట్ patrol వల్ల ప్రజలతో స్నేహం పెరిగి వారి సహకారంతో ప్రో-ఆక్టివు అంటే నేర నిరోధం చెయ్యవచ్చు." కానిస్టేబుల్స్ కి చెప్పాడు కృష్ణ.

"ప్రో-ఆక్టివు ఎలా అమలు పరచాలి సార్." అడిగాడు కానిస్టేబుల్.

"ఎవరి ఇంటి అద్దమైన పగిలి ఉంటె, రిపేర్ చేయించమని చెప్పాలి. ఎందుకంటే అలాగే వదిలేస్తే మిగతా గ్లాసెస్ ను కూడ ఎవరో ఒకరు పగల గొడుతారు. అలా విధ్వంసకారులు తయారు అవుతారు. ఓపెన్ ప్లాట్ లలో చెట్లు పెరిగి ఉంటె వాటిని చదును చేయించాలి. ఎక్కువగా ఫుట్ patrol చెయ్యాలి. అనుమానిత, నిషిద్ధ మరియు పాత నేరస్తులపై నిఘా పెయ్యాలి. బీట్ అంటే పెళ్ళామా? వచ్చామా? అని కాదు. బీట్ లో ముఖ్యమైనవి వాచింగ్ మరియు వెయిటింగ్. అంటే సినిమా హాల్, గుడి, బడి, వైన్ షాప్, బస్సు స్టాండ్ లాంటి రద్దీ ప్రదేశాలలో నేరాలకు పాల్పడే వాళ్ళను గమనించడం. హైవే, కాలిబాటలో, నిర్జన ప్రదేశాలలో మరియు నేరస్తుల అడ్డల వద్ద వాళ్ళ రాక పోకలను గమనించడానికి ఎదురు చూడడం. దీనినే బ్రోకెన్ విండో థియరీ అంటారు. ఈ రోజు నుండి నా పి.ఎస్. పరిధిలో ఎలాంటి నేరాలు జరగడానికి వీల్లేదు. ఒకవేళ జరిగిన నేరస్తుడు తప్పించుకోవడానికి వీల్లేదు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఓకే వెళ్ళండి." అందరికి సూచనలు ఇచ్చాడు ఎస్.ఐ. కృష్ణ.

కానిస్టేబుల్స్ అందరు సెల్యూట్ చేసి, ఎవరి పనులలో వారు నిమగ్నమయ్యారు.

*****

4

సంజయ్ ఒక డాక్టర్. అతనికి ఇద్దరు కొడుకులు రమేష్ – సురేష్.

ఒక కూతురు. ఆమె పేరు దీపిక, 15 ఇయర్స్ ఏజ్....

పబ్లిక్ హై స్కూల్ లో చదువుతుంది. ఒక్కతే కూతురు....

అందరిలో చిన్నది కావడం వల్ల గారాబం బాగా చేసేవాడు. ఏది అడిగితే అది క్షణాలలో ఇచ్చేవాడు.

ఎప్పుడు సీరియస్ గా కనిపించే సంజయ్ అంటే ఇంట్లో వాళ్ళందరికీ భయం, భక్తీ, గౌరవం అంతకు మించి ప్రేమ.

హెల్త్ పాయింట్ అఫ్ వ్యూ లో ఫుడ్ కంట్రోల్.
ఎడ్యుకేషన్ పాయింట్ వ్యూ లో షికార్లు కంట్రోల్.
ఫ్యూచర్ పాయింట్ వ్యూ లో ఖర్చులు కంట్రోల్ చేసేవాడు.

అతడు క్లినిక్ వెళ్ళినంత సేపు వాళ్ల ఇష్టారాజ్యం.
వచ్చాడంటే పిన్ డ్రాప్ సైలెన్స్!
ఫుడ్ లో ఆయిల్ తగ్గించాలనే వాడు. కారం, ఉప్పు తగ్గించమనేవాడు.
అవసరం అయిపోగానే లైట్స్, ఫ్యాన్ లు ఆఫ్ చేయకపోతే అరిచేవాడు.
ఫ్రెండ్స్ తో చాటింగ్, షికార్లు చేయనిచ్చేవాడు కాదు.

పాకెట్ మని ఇచ్చేవాడు. మళ్ళీ సాయంత్రం చూపించామనేవాడు.
ఒకవేళ ఖర్చు పెడితే, లెక్కలు అడిగే వాడు.

అదేమిటో కాని దీపిక విషయంలో అన్నీ రివర్స్....
సంజయ్ తన తల్లిని ఎంతో ప్రేమించే వాడు. ఆమె మరణాన్ని తట్టుకోలేక పోయాడు. ఆమె మరణించిన మరుసటి సంవత్సరానికి దీపిక పుట్టింది.
వాళ్ళమ్మ పోలికలు అచ్చు గుద్దినట్లు దీపికకు రావడం.
దీపిక లో వాళ్ళమ్మను చూసుకుంటున్నాడు.
అందుకే దీపికను మమ్మీ, మమ్మీ అని పిలుచేవాడు.  ఆమె ఏమి చెప్పితే, వాటి అన్నింటికీ  గంగిరెద్దుల తలూపుతాడు. ఇంట్లో వాళ్లకి ఏ అవసరం వచ్చిన

దీపికను ఆశ్రయిస్తారు. దీపిక డాడిని అడిగి ఏర్పాటు చేస్తుంది.
అందుకే దీపిక అందరికి తలలో నాలుక అయ్యింది.

*****

5

పేపర్ బాయ్ పేపర్ విసిరాడు. పెద్దబ్బాయ్ రమేష్ ఆ పేపర్ తీసుకుని, సోఫాలో కూర్చుని, న్యూస్ చదువుదామని తాపిగా పేపర్ విప్పాడు. దీపిక వెనుక నుండి వచ్చి పేపర్ లాగేసుకుంది.

"ఏయ్...."అంటూ కొట్టడానికి చెయ్యి ఎత్తాడు రమేష్.
"నాన్నా...." అని గట్టిగా అరిచింది దీపిక.
"ఏమిటమ్మా" గదిలో నుండే అడిగాడు సంజయ్.
"రాక్షసి" కసిగా అంటూ అక్కడ నుండి తన గదిలోనికి పరుగెత్తాడు రమేష్.

దీపిక నవ్వుకుంటూ పేపర్ చదువుతూ తన రూం లోనికి వెళ్ళింది.
రమేష్ గది తెరిచి, తల బయట పెట్టి, దీపిక గది వైపు చూసాడు.
దీపిక గది తలుపులు మూసి ఉన్నాయి. తలుపు చప్పుడు కాకుండా బాత్రూం దగ్గరకు వెళ్ళి, బాత్ రూం డోర్ తీసాడు. లోపలి అడుగు పెట్టబోయాడు.

"థాంక్స్" అంటూ రమేష్ ను నెట్టేసి బాత్రూం లోనికి దూరింది దీపిక.
అతను తలపట్టుకుని అక్కడే నిలబడ్డాడు.
"దీనికే తలపట్టుకున్నావా? ఇంకా నయం. నిన్న నాకు ఏమి జరిగిందో తెలుసా?"అన్నాడు చిన్న అబ్బాయి సురేష్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Criminals+Criminals**

* * *